క్లుప్తంగా

అంతారానికి బస్సు సర్వీసు ప్రారంభం



బస్సుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

దౌల్తాబాద్: అంతారం గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీసును బుధవారం ప్రారంభించారు. మూడేళ్లుగా బస్సు సర్వీసును నిలిపివేయడంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఈ విషయాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సును పునరుద్ధరించేలా తగిన చర్యలు తీసుకున్నారు. దీంతో ఆర్టీసీ బస్సు సర్వీసును తిరిగి ప్రారంభింపజేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

మండల విద్యాధికారి గోపాల్



రికార్డులను పరిశీలిస్తున్న గోపాల్

పరిగి: ఉపాధ్యాయులు విధులను నిర్లక్ష్యం చేస్తే శాఖపరమైన చర్యలు తప్పవని మండల విద్యాధికారి గోపాల్ హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని యాబాజీగూడ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. ఎస్‌ఏ 1 పరీక్షల మూల్యాంకనం చేయకపోవడంతో ప్రధానోపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉంటారని వారికి మెరుగైన విద్యా బోధన చేపట్టాలన్నారు.

గ్యార్మీ ఉత్సవాలను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న గుల్షన్

కొడంగల్ రూరల్: గ్యార్మీ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బి గుల్షన్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శుక్రవారం పట్టణంలోని జామె మసీద్ నుంచి పోలీస్‌స్టేషన్ సమీపంలోని మహిబూబ్ సుభాని దర్గా వరకు గంధోత్సవ ర్యాలీ నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. దర్గాలో ప్రార్థనల అనంతరం సాయంత్రం అన్నదానం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎండీ సర్తజ్ హుస్సేన్, గ్యార్మీ షరీఫ్ అధ్యక్షుడు మీర్జా నిసార్ బేగ్, ఉపాధ్యక్షుడు షేక్ ఖాలీద్, ఎండీ ఆబిద్, ఎండీ ఆమెర్ హుస్సేన్, సుల్తాన్ నసీరోద్దీన్ సైఫాన్, సయ్యద్ అర్షద్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కమిటీల ఏర్పాటుతోనే సంఘం బలోపేతం

కొడంగల్: కమిటీల ఏర్పాటుతోనే సంఘం బలోపేతం అవుతుందని పలువురు మున్నూరు కాపు నాయకులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మున్నూరు కాపు యువక మండలి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘాల ఏర్పాటు గురించి చర్చించారు. నియోజకవర్గంలోని కొడంగల్, బొంరాస్‌పేట, దుద్యాల, దౌల్తాబాద్ మండల కమిటీలను, యువక మండలి కమిటీలు, గ్రామ కమిటీలు, మహిళా సంఘం కమిటీలను ఏర్పాటు చేసిన తర్వాత తాలూకా సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కొడంగల్ యువక మండలి అధ్యక్షుడు కానుకుర్తి హన్మంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాకారం అరుణ్‌కుమార్, అరిగె ఓం ప్రకాశ్, బొంకురు కిష్టప్ప, నరేష్‌కుమార్, కానుకుర్తి రాములు, శేఖర్, తూము వెంకటయ్య, రాములు, కానుకుర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

పరిగి: అంకిత స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి గోపాల్ అన్నారు. బుధవారం చిట్యాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, చెప్పులు, మ్యాట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడారు. స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ ప్రకాశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫిలిప్స్, గ్రామస్తులు రాజాపుల్లారెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

దీపావళి.. కాంతులకేళి

- ప్రారంభమైన పండుగ వాతావరణం
- మార్కెట్లో ఆకర్షణీయమైన ప్రమిదలు
- పూలకు భలే గిరాకీ



ధారూరు: ఎబ్బనూర్ రోడ్డు పక్కన బంతిపూల విక్రయం

అనంతగిరి: దీపావళి అంటేనే దీపాలతో ప్రత్యేకంగా అలంకరించుకునే పండుగ. పట్టణంలోని వ్యాపారస్తులు, గృహ యజమానులు తమతమ దుకాణాలు, ఇండ్లల్లో లక్ష్మీపూజ చేసుకోవడం అనవాయితీ. ఇందులో భాగంగా పలువురు వ్యాపారులు దుకాణాలకు రంగులు వేయడంతో పాటు విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేస్తున్నారు. అలాగే దీపావళి పండుగకు దీపాంతలు వెలిగించడం ఆచారంగా కొనసాగుతుంది. ఇందుకోసం మహిళలు మార్కెట్‌లో రకరకాల దీపాంతలను, బొమ్మల కొలువులను, ప్రమీదలను కొనుగోలు చేస్తుండటంతో మార్కెట్ సందడిగా మారింది.

మట్టి ప్రమిదలతో పాటు కళాత్మకమైనవి..

దుద్యాల్: కాలానుగుణంగా కొత్తకొత్త పద్ధతులతో కొత్తదనం కోరుకుంటున్నారు. దీపావళి రోజు సాధారణ మట్టి ప్రమిదలను పెట్టి వెలిగించేవారు. నేడు మార్కెట్లో సాధారణ ప్రమిదలతో పాటు కళాత్మకమైన పెద్దపెద్ద ప్రమిదలు కూడా అందుబాటులో ఉన్నాయి. కళాత్మకమైన ప్రమిదలలో దీపాలు వెలిగించి ఆనందిస్తున్నారు. టెర్రకోట వస్తువుల తయారీ దారులు ప్రత్యేకంగా పెద్దపెద్దవి, వెడల్పాటి దీపాలను రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ప్రమిదలు అమ్మే దుకణాల్లో సాధారణ మరియు కళాత్మకమైన ప్రమిదలు కూడా అందుబాటులో ఉండడంతో వాటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. పైగా వాటిలో నూనే ఎక్కువగా పీల్చుకోదు, దీపం ఎక్కువ సేపు వెలుగుతుంది. అందుకే మహిళలు వీటిని కొనుగోలు చేస్తున్నారు.

ఆకర్షించే డిజైన్లు...

సాధారణ డిజైన్ల మట్టి ప్రమిదల స్థానంలో వివిధ ఆకరాలలో అందరిని ఆకర్షించే డిజైన్లలో లభిస్తున్నాయి. దీంతో ఇటీవల కాలంలో ఇలాంటి ప్రమిదల కొనుగోలు పెరిగింది. ప్రధాన మార్కెట్లు, ప్రధానరోడ్లు, కూడళ్లలో ప్రమిదల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.

జోరందుకున్న పూల విక్రయం..

ధారూరు: గురువారం నిర్వహించే దీపావళి పండుగకు బంతి, చేమంతి పూల విక్రయాలు జోరుగ సాగుతున్నాయి. సమీప పొలాల్లోంచి వీటిని తీసుకొచ్చి హైదరాబాద్ నగరంలో విక్రయించేందుకు బస్తాల్లో తీసుకెళ్లారు. బుధవారం ఉదయం నుంచి తాండూర్–వికారాబాద్ ప్రధాన రోడ్డు పక్కనే, ధారూరు మండలంలోని కేరెళ్లి, ఎబ్బనూర్, బాచారం గ్రామాల పూల రైతులు విక్రయాలు కొనసాగించారు. కిలో రూ.50 నుంచి రూ.70 వరకు బంతిపూలను కొనుగోలు చేస్తున్నారు.



దుద్యాల్: ప్రమిదల అమ్మకాలు చేస్తున్న వ్యాపారి



దుద్యాల్: మార్కెట్లో అందుబాటులో ప్రమిదలు



అనంతగిరిలో వెలసిన ప్రమిదల దుకాణం

పౌరహక్కులపై అవగాహన తప్పనిసరి



నవాబుపేట: మాట్లాడుతున్న తహసీల్దార్ జయరాం



మోమిన్‌పేట: మాట్లాడుతూన్న అర్‌ఐ గోవర్ధన్

యాలాల: పౌరహక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ అంజయ్య, ఎస్‌ఐ శంకర్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కోకట్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. సమాజంలో ప్రతిఒక్కరూ చట్టాలను తెలుసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి వీరానందం, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బంట్వారంలో..

బంట్వారం: బొప్పునారం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఆర్‌ఐ రాంగోపాల్ ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పౌరహక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

మోమిన్‌పేటలో..

మోమిన్‌పేట: అంటరానితనం అమానుషమని, చట్టరీత్యా నేరమని అర్‌ఐ గోవర్ధన్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని రాళ్లగుడుపల్లిలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ జైపాల్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేటలో..

నవాబుపేట: ప్రజలందరూ సమానమే అని నవాబుపేట తహసీల్దార్ జయరాం పేర్కొన్నారు. మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఎంపీడీవో అనురాధ,, ఆర్‌ఐ రజితరాణి, ఎస్సీ హాస్టల్ వార్డెన్ శుక్లవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

కుల్కచర్ల: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కుల్కచర్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం కులకచర్ల మండలం పీరంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

సమస్యలు తలెత్తకుండా చర్యలు

కుల్కచర్ల: పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఇంచార్జి ఎంపీఓ భాస్కర్ గౌడ్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలో పలు పారిశుద్ధ్య నిర్మూళన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

పరామర్శ

యాలాల: మండల పరిధిలోని బెన్నూరు గ్రామానికి చెందిన ఇర్ఫాన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తండ్రి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు విఠల్‌రెడ్డి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పంజుగుల శ్రీశైల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పటేల్‌రెడ్డి, వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ లక్ష్మప్ప, ఏఎంసీ మాజీ డైరెక్టర్ మంత్రి వెంకటయ్య, పాల్గొన్నారు.

పథకాల అమలుకు సర్వే కీలకం

– ఎన్యూమరేటర్ల శిక్షణలో ఎంపీడీఓలు



మోమిన్‌పేటలో మాట్లాడుతున్న ఎంఈఓ మల్లేశం

మోమిన్‌పేట: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్యూమరేటర్‌లకు శిక్షణ నిర్వహించారు. ఎంఈఓ మల్లేశం, ఎంపీఓ యాదగిరి, ఏఓ జయశంకర్, ఏపీఎం రాజు, పాల్గొన్నారు.

బంట్వారం: కులగణన సర్వే పక్కాగా ఉండాలని ప్రత్యేకాధికారి కమలాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎంపీడీఓ రాములు, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీఓ నాగరాజు, ఎంఈఓ వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్: కులగణన సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలో త్వరలో చేపట్టనున్న సర్వేపై పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పూర్తిస్థాయి అవగహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు.

ధారూరు: ధారూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్ల శిక్షణలో ఎంపీడీఓ నర్సింహులు మాట్లాడారు. ప్రభుత్వం జారీ చేసిన 56 ప్రశ్నలను నింపాల్సి ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ షఫీఉల్లా, మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

దోమ: సమగ్ర కుటుంబ సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి హన్మంతురావు, ఎంపీడీఓ మహేశ్‌బాబు అధికారులను ఆదేశించారు. దోమ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, వీఓఏలు, ఆశావర్కర్లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు శిక్షణ నిర్వహించారు. ఎంపీఓ సోమలింగం, ఎంఈఓ వెంకట్, ఏఓ ప్రభాకర్‌రావు, ఎంపీహెచ్ ఈఓ ప్రభులింగం తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలని మండల త్యేక అధికారి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంపీడీవో అనురాధ, ఎంపీవో విజయ్ కుమార్, సూపరింటెండెంట్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుల్కచర్ల: కులగణనను త్వరితగతిన పూర్తి చేయాలని కుల్కచర్ల మండల ప్రత్యేకాధికారి వెంకటయ్య, ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో ఎన్యూమరేటర్స్‌లకు శిక్షణ నిర్వహించారు. తహసీల్దార్ మురళీధర్, ఎంఈఓ హబీబ్ అహ్మద్, ఏపీఎం శోభ, పాల్గొన్నారు.

బొంరాస్‌పేట: మండలంలోని అన్ని నివాస ప్రాంతాల్లో కొనసాగనున్న సమగ్ర కుటుంబ సర్వేకు సిద్ధం కావాలని మండల ప్రత్యేకాధికారి రాంరెడ్డి పేర్కొన్నారు.

పూడూరు: ప్రభుత్వం చేపడుతున్న ఇంటింటి సమగ్ర సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ పాండు తెలిపారు.

తాండూరు: ప్రభుత్వం చేపట్టనున్న సర్వేపై ఎన్యూమరేటర్‌లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని తాండూరు మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సింహారెడ్డి పేర్కొన్నారు.



బంట్వారం: మాట్లాడుతున్న కమలాకర్‌రెడ్డి



దౌల్తాబాద్: అవగహన కల్పిస్తున్న శ్రీనివాస్



తాండూరు: మాట్లాడుతున్న విక్రమ్‌సింహారెడ్డి

ప్రజల పక్షాన పోరాటం చేస్తా

మున్సిపల్ ఛైర్మన్ అశోక్‌కుమార్



అనంతగిరి: కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

పరిగి: బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజల పక్షానే తను పోరాట చేస్తానని మున్సిపల్ చైర్మన్ ముకంద అశోక్‌కుమార్ పేర్కొన్నారు. రూ.18,500 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపొద్దని బీఆర్‌ఎస్ చేసిన పోరాట ఫలితంగానే ప్రజలపై భారం వేయలేదన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 18,500 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపేందుకు కుట్ర చేస్తే దాన్ని నివారించేందుకు బీఆర్‌ఎస్ పోరాటం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ పోరాట ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ భారం వేయకుండా వెనక్కి తగ్గిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరవింద్‌రావు, ప్రవీణ్‌రెడ్డి, తాహేర్‌అలీ, రవీందర్, రవికుమార్, నాగేశ్వర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరిలో..

అనంతగిరి: ప్రజలపై విద్యుత్ చార్జీల భారం వేయకుండా అడ్డుకున్నందుకు వికారాబాద్‌లో జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆనంద్ మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన 10 నెలల్లోనే ఆ పార్టీని ప్రజలు వ్యతిరేఖిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు రామస్వామి, అనంత్‌రెడ్డి, గోపాల్ ముదిరాజ్, రాములు, మాజీ ఏఎంసీ చైర్మన్ విజయ్‌కుమార్, మండల అధ్యక్షుడు కమాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

యాలాల ఎస్‌ఐ శంకర్



సీసీ కెమెరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ శంకర్

యాలాల: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా మారుతున్నాయని యాలాల ఎస్‌ఐ శంకర్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ముద్దాయిపేటలో సీసీ కెమెరాల ఏర్పాటు అవశ్యకతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలు పరిరక్షణకు ప్రతీఒక్కరి సహకారం అవసరమన్నారు. మారుతున్న కాలానికనుగుణంగా సాంకేతిక మార్పులు అవసరమన్నారు. మండలంలో మేజర్ పంచాయతీ గ్రామమైన ముద్దాయిపేటలో ప్రధాన చౌరస్తా, పొరుగు మండలానికి వెళ్లే దారిలో, గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు క్రిష్ణయ్యగౌడ్, బిచ్చన్నగౌడ్, వాసిద్‌ఖాన్, ఆరిఫ్ హుస్సేన్, రాజప్ప, లక్ష్మప్ప, నర్సింహులు, రాజుచారి, బస్వరాజ్, నరేందర్, మహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

అనంతగిరి: వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కా భవనం నిర్మించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ హరీష్‌రావు డిమాండ్ చేశారు. వికారాబాద్‌లోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డిగ్రీ కళాశాలకు పక్కా భవనం నిర్మించకపోవడం మౌలిక సదుపాయాలను కల్పించకపోవడంతో పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రలో భాగమన్నారు.

ఉప తహసీల్దార్‌గా వీరేశ్‌బాబు



దుద్యాల్: ఉప తహసీల్దార్‌గా వీరేశ్‌బాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం నుంచి సిబ్బంది కొరత ఉండేదని గతంలో పలువురు తహసీల్దార్‌లు, మండల వాసులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతోనే ఉప తహసీల్దార్‌ను కేటాయించారని పలువురు చెబుతున్నారు.

విద్యార్థుల ఉన్నతికి కృషి

కుల్కచర్ల: విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తామని ఇప్పాయిపల్లి మాజీ ఎంపీటీసీ సంధ్యాఆనంద్ పేర్కొన్నారు. బుధవారం కుల్కచర్ల మండలం ఇప్పాయిపల్లి జెడ్పీఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సాక్స్ అండ్ షూస్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాండురంగయ్య, అమ్మఆదర్శ కమిటీ చైర్మన్ సుధారాములు, ఉపాధ్యాయులు సరిత, రుక్మిణి, శివశంకర్, శ్యాంసుందర్, యాదయ్య, మహమూద్, శంకర్, నీలరాఘవేందర్, మల్లయ్య పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నతికి కృషి

కుల్కచర్ల: విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తామని ఇప్పాయిపల్లి మాజీ ఎంపీటీసీ సంధ్యాఆనంద్ పేర్కొన్నారు. బుధవారం కుల్కచర్ల మండలం ఇప్పాయిపల్లి జెడ్పీఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సాక్స్ అండ్ షూస్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాండురంగయ్య, అమ్మఆదర్శ కమిటీ చైర్మన్ సుధారాములు, ఉపాధ్యాయులు సరిత, రుక్మిణి, శివశంకర్, శ్యాంసుందర్, యాదయ్య, మహమూద్, శంకర్, నీలరాఘవేందర్, మల్లయ్య పాల్గొన్నారు.



విద్యార్థులకు షూస్ పంపిణీ చేసిన సంధ్యాఆనంద్ తదితరులు